ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 17, నవంబరు, 2014

తెలంగాణ రాష్ట్రంలో రహదారులను మెరుగు పరచాలని నిర్ణయించుకున్న ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. పంచాయతిరాజ్, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, బకాయిల చెల్లింపు తదితర అంశాలకు సంబంధించిన ఫైలుపై ముఖ్యమంత్రి సోమవారం సంతకం చేశారు. గతంలో పంచాయతిరాజ్ శాఖ పరిధిలోని రహదారులను పట్టించుకోలేదు. దాదాపు పదేళ్లుగా అవి నిర్లక్ష్యానికి గురయ్యాయి. పిఆర్ పరిధిలో రోడ్ల పనులు చేసిన కాంట్రాక్టర్లకు కూడా డబ్బులు చెల్లించలేదు. గ్రామీణ ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించే పంచాయతిరాజ్ శాఖ పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యింది. ఈ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి అన్నింటికంటే ముందు పంచాయతిరాజ్ శాఖ చెల్లించాల్సిన రూ. 153 కోట్ల బకాయిలను చెల్లించే ఫైలుపై సంతకం చేశారు. ఇకపై రహదారుల పనులకు సంబంధించిన బిల్లులను వెంట వెంటనే చెల్లించాలని, దీనికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు కూడా జరిగాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని 20 వేల కిలోమీటర్ల మట్టి రోడ్లను బాగు చేయాలని చెప్పారు.

## పరిపాలన అనుమతులు పొందిన పనులు

### పంచాయతిరాజ్

- 2014 - 15, 2015-16 సంవత్సరాలలో రూ. 5,470 కోట్లతో పంచాయతిరాజ్ రోడ్ల అభివృద్ధి.
- రూ. 1,885 కోట్లతో 14,500 కిలోమీటర్ల పొడవైన బి.టి. రహదారుల మరమ్మత్తులు.
- రూ. 100 కోట్లతో 10 వేల కిలోమీటర్ల మెటల్ రోడ్ల మరమ్మత్తులు.
- రూ. 500 కోట్లతో 20 వేల కిలోమీటర్ల మట్టి రోడ్ల అభివృద్ధి.

- రూ. 2,035 కోట్లతో 4,160 కిలోమీటర్ల మెటల్, మొరం రోడ్లను బి.టి.రోడ్ల స్థాయిలో అభివృద్ధి చేయడం.
- రూ. 250 కోట్లతో బ్రిడ్జిలు, కాజ్‌వేల నిర్మాణం.

## ఆర్ అండ్ బి.

- రూ. 2,400 కోట్లతో 10 వేల కిలోమీటర్ల బి.టి.రోడ్ల మరమ్మత్తులు.
- రూ. 2595 కోట్లతో 149 మండల కేంద్రాలకు జిల్లా కేంద్రాలకు మధ్య 2000 కిలోమీటర్ల డబుల్ లేన్ రోడ్ల నిర్మాణం.
- రూ. 1500 కోట్లతో సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చడం.
- ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, గజ్వేల్ నగరాలకు రింగురోడ్లు.

---

సిపిఆర్ఓ టు సిఎం